పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

తేదిః 3.08.2014

పౌల్ట్రి పరిశ్రమకు వ్యవసాయ హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చెప్పారు.

పౌల్ట్రి పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షుడు రంజిత రెడ్డి నాయకత్వంలో పలువురు ప్రతినిధులు ఆదివారం ముఖ్యమంత్రిని అధికార నివాసంలో కలిశారు. పౌల్ట్రి పరిశ్రమను వ్యవసాయ రంగం మాదిరిగానే గుర్తించాలని, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ముఖ్యంగా విద్యుత్ సబ్సిడీలు, మొక్కజొన్న సబ్సిడిలు ఇవ్వాలని కోరారు. పౌల్ట్రి పరిశ్రమ ఆటుపోట్లను ఎదుర్కొంటుందని, ప్రభుత్వం నుండి సాయం కావాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో దాదాపు 25 వేల మందికి పైగా కోళ్ల పరిశ్రమ నడుపుతున్నట్లు తమ వద్ద సమాచార వున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. కోళ్ల పరిశ్రమ యజమానుల కోరికను సానుభూతితో పరిశీలిస్తానని చెప్పారు. కోళ్ల పరిశ్రమను తెలంగాణ పునర్నిర్మాణంలో ఏలా భాగస్వాములను చేయాలనే విషయంపై సముచిత నిర్ణయం తీసుకొంటామన్నారు.

ముఖ్యమంత్రి తో సమావేశం తరువాత కోళ్ల పరిశ్రమల యజమానులు సంతృప్తి వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించుకొంటున్నా ఏ ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మాత్రం చాలా సహృదయంతో అర్థం చేసుకున్నారని, తమ సమస్యలపైన ముఖ్యమంత్రికి లోతైన అవగాహన వుందని చెప్పారు. కోళ్ల పరిశ్రమల యజమానులతో పాటు ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ కూడా కోళ్ల పరిశ్రమ స్థితి గతులపై సిఎంతో చర్చించారు.

---

**సిపిఆర్ఒ టు సిఎం**